జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 13 | జూన్ | 2025 ◆ పేజీలు : 5



## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జి



**భద్రాచలం టౌన్,జూన్ 12(ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని గురువారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి(జడ్జి) గోపాలకృష్ణరావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు తొలుత ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మితాయారు అమ్మవారు, శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టతను అర్చకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# విద్యలో నాణ్యతే ప్రధానం

## అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ

- ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెరిగాయి
- ఉత్తమవిద్య అందించేందుకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉంది.. ఎమ్మెల్యే జారె
- విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్‌లు అందించిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట, జూన్ 12, ప్రజాజ్యోతి:** విద్యలో నాణ్యత ప్రధానమైనదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచి ఉత్తమ విద్యను అందించేందుకు కట్టుబడి ఉందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు విద్య చాలా అవసరమని, విద్యార్థులు చదువులో తమను తాము ఉత్తమంగా తీర్చి దిద్దుకుంటూ సాంకేతికతను అంది పుచ్చుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల ఎంత నిబద్ధతతో ఉందో తెలుసుకునేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

మిగతా 2 లో...





## ఇందిరమ్మ ఇండ్లతో ప్రజల్లో ఆనందం

- అన్ని వర్గాల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం: ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో ప్రజల్లో ఆనందం వెల్లువిరుస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. గురువారం ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 24 వార్డులలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు సాధ్యమావుతాయని పేర్కొన్నారు. లబ్దిదారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇంటినిర్మాణం చేపట్టాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా గతం, ప్రస్తుతం తన హయాంలోనే నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు కావడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

మిగతా 2 లో...

## బాల కార్మికులను గుర్తించండి

- విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం పాఠశాలల్లో చేర్పించండి
- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్




**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 12, ప్రజాజ్యోతి:** బడి ఈడు బాలలందరూ బడిలోనే ఉండాలని బాల కార్మికులుగా ఎవరూ మిగిలిపోకూడదని జిల్లా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. జూన్ 12 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను ఆయన గురువారం తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైనందున బడి ఈడు పిల్లలందరినీ కూడా పాఠశాలలో చేర్పించాలని ఎవరు కూడా పని ప్రదేశంలో

మిగతా 2 లో...

## గంజాయి తరలిస్తున్న ఆరుగురు అరెస్టు

-పట్టుబడిన వారిలో ముగ్గురు మైనర్లు



2 లో...

## విద్యలో నాణ్యతే ప్రధానం





(మొదటి పేజీ తరువాయి...)

కార్యక్రమం నిదర్శనమన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తమ కుటుంబ అభివృద్ధితోపాటు సమాజాభివృద్ధికి తమ వంతు సహాయం అందించాలన్నారు. త్వరలోనే "విద్యాభివృద్ధికి నేను సైతం" చేయుట అనే కార్యక్రమాన్ని ప్రవేశపెడతానని విద్యావంతులు, ఉద్యోగ, వ్యాపార, సామాజిక సేవ కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎంఈఓ ప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్ ,మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్, మిండా హరిబాబు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో ప్రజల్లో ఆనందం





(మొదటి పేజీ తరువాయి...)

ప్రక్రియ చేపట్టడం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందాయని స్పష్టం చేశారు. 24 వార్డులలో పెద్ద ఏత్తున స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ, ఏఈ, మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, మున్సిపల్ డీఈ మురళీ, ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల. సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియెల్, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు జాఫర్, ఈసం లక్ష్మణ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, 24 వార్డుల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



**ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి:** రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు స్పష్టం చేశారు. గురువారం మండలంలోని కొమరారంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా ధరణిని బంగాళాఖతంలో కలిపి భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. సన్న చిన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని రైతులకు హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నూతన భూ భారతి చట్టం తీసుకురావడం సంతోషకరమని పేర్కొన్నారు. తరాలుగా సాగు చేసుకుంటూ పట్టాలు లేని రైతు లందరికి ప్రజా ప్రభుత్వం సమగ్రంగా సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వబోతుందని, గత ప్రభుత్వ హయంలో రైతులందరికి సబ్సిడీలను ఇవ్వకుండా మోసం చేసిందని, ప్రజా ప్రభుత్వం రైతుల మేలుతో పాటు ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు ఉచిత బస్ వంటి ఉచిత పథకాలను ఇస్తుందని, ప్రతి పేదవాడు మూడు పూటలా తినేందుకు సన్న బియ్యం ఇస్తుందన్నారు. ప్రజల కోసం పరితపించే ప్రజా ప్రభుత్వానికి అండగా నిలువాలని కోరారు. అనంతరం నూతన పట్టాల కొరకు రైతులు అధికారులకు అర్జీలు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోట రవికుమార్, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## పెంచిన బస్సు పాస్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

- సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



**భద్రాచలం టౌన్, జూన్ 12 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్సు పాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు పాసులపై 20% నుండి 50% వరకు పెంచడం వల్ల ప్రజలపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. విద్యార్థుల బస్ పాస్ పై కూడా చార్జీలు పెంచడంతో సామాన్య విద్యార్థులపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. స్కూల్ ఓపెనింగ్ కావడంతో పల్లె ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు పాసుల ద్వారా వచ్చి చదువుకునే విద్యార్థులకు భారం అవుతున్నాయని అన్నారు. తక్షణమే పెంచిన బస్సు చార్జీలను ఉపసంహరించుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు పథకం పెట్టి వచ్చిన నష్టాన్ని ఈ విధంగా చార్జీలు పెంచి సామాన్య ప్రజలపై భారాల మోపడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు,సంద్ర భూపేంద్ర, కుంజా శ్రీనివాస్, ఎస్ అజయ్ కుమార్,కోరాడ శ్రీనివాస్, ధనకొండ రాఘవయ్య, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, శాఖ కార్యదర్శిలు డి రామకృష్ణ,జి నాగలక్ష్మి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికులను గుర్తించండి

(మొదటి పేజీ తరువాయి...)

ఉండవద్దని ,బాలలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.బడిబాట కార్యక్రమం ప్రారంభమైనందున ప్రజలు తల్లిదండ్రులు అధికారులు అందరూ కలిసి నూరు శాతం పాఠశాలలో నమోదు జరిగే విధంగా కృషిచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా రూపొందించడానికి కృషి చేయాలని తెలిపారు. బాలలు ఎక్కడెక్కడ పని ప్రదేశాలలో ఉన్నారో గుర్తించాలని తెలిపారు. జిల్లాలోని బడిఈడు బాలలందరూ తప్పనిసరిగా పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో , అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎం డి షార్ఫోద్దీన్ , జిల్లా బాలల పరిరక్షణ అధికారిని హరి కుమారి, డిసిపియు యూనిట్ బాధ్యులు అజీజ్, నాగరాజు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఆరుగురు అరెస్టు

**భద్రాచలం టౌన్,జూన్ 12(ప్రజాజ్యోతి):** భద్రాచలంలో ఎక్సైజ్శాఖ ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ బృందం ఎస్సై శ్రీహరిరావు, సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు ద్విచక్రవాహనాలపై ఎండుగంజాయి తరలిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. భద్రాచలం కూనవరం రోడ్డు వద్దతనిఖీలు నిర్వహిస్తుండగా రెండు ద్విచక్రవాహనాలపై ఆరుగురు వ్యక్తులు వస్తున్నారు. అనుమానం వచ్చివాహనాలు తనిఖీ చేయగా 4.274 కిలోల ఎండుగంజాయి లభ్యమైనట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో ముగ్గురు మైనర్లు పాల్వంచకు చెందిన వారు కాగా ఏపీలోని ఏలూరుకు చెందిన పుసుపులేటి నాగకుమార్,వంజరపు శ్రీనివాస్, అయనపల్లి అభిషేక్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి మూడు సెల్ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసి సీజ్ చేసినట్లు తెలిపారు. వారిని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ తరలించి కేసునమోదు చేసినట్లు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై శ్రీహరిరావు తెలిపారు. ఒడిస్సాలోని మల్కాన్ గిరి నుంచి పాల్వంచకు, ఏపీలోని ఏలూరుకి గంజాయి తరలిస్తున్నట్లు నిందితులు పేర్కొన్నారన్నారు. ఈ తనిఖీల్లో హెడ్కానిస్టేబుల్ కరీం, బాలు, కానిస్టేబుళ్లు సుధీర్, వెంకటేష్, విజయ్ కుమార్, హరీష్, వీరబాబు పాల్గొన్నారు.

## ఎస్టీ ఉద్యోగుల రోస్టర్ రికార్డుల పరిశీలన



**ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఎస్టి ఎస్సీడబ్ల్యూఏ ఉద్యోగుల ఏరియా స్థాయి అంతర్గత నియామకాలు, పదవుల్లో షెడ్యూల్ తెగ రిజర్వేషన్ నియామకాల అమలుకు సంబంధించిన రోస్టర్ రికార్డులను గురువారం చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ (ఏరియా జియం) వీసం. కృష్ణయ్య కమిటీ సభ్యులు ఏ భాస్కరరావు, బి నాగేశ్వరరావు యు. బ్రహ్మం లు పరిశీలించారు. అనంతరం ఏరియాలోని వివిధ గనులు విభాగాలలో ఉన్న ఖాళీలను అనుగుణంగా చేపట్టిన నియామకాలు పదోన్నతుల వివరాలను డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుగుణంగా ఏరియాలో అమలు చేస్తున్న రోల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. షెడ్యూల్ తెగల రిజర్వేషన్ నిష్పత్తి ప్రకారం వివిధ గనులు విభాగాలలోని ఖాళీలను భర్తీ చేయాలని ఏరియాలో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీల వివరాలు అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని ఎస్టి ఉద్యోగుల సంఘం ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, నూతన డిజియం (పర్సనల్) తుకారం, అధికారులు రత్నం, వెంకటేశం, ఎస్టి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఎ. ఉపేందర్ వి. కిషన్, యల్. ఏర్య, బి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పికి అధికారం

# అణగారిన జాతుల అభివృద్ధికి సోపానం

- గోగికర్ రామ్ లక్ష్మణ్ బిఎస్పి పార్టీలో చేరడం బహుజన ఉద్యమ బలో పేతానికి నిదర్శనం



**చర్ల, జూన్12, ప్రజాజ్యోతి:** బిఎస్పి పార్టీలోకి వలసల పర్వం మొదలైంది. ఇటీవల కాలంలో చర్ల మండలంలోని బిఎస్పి పార్టీ ఓ కొత్త వరవడితో ముందుకు సాగుతోంది. బహుజన రాజ్యాధికారమే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నబిఎస్పి పార్టీని ప్రజలు ముఖ్యంగా యువత ఆదరిస్తున్నారని చెప్పడానికి నిదర్శనమే ఇటీవల జరిగిన భారీ చేరికలు. బహుజనవాదానికి పార్టీ సిద్ధాంతానికి ఆకర్షితులై జర్నలిస్ట్ గోగికర్ రామ్ లక్ష్మణ్ బిఎస్పి పార్టీలో చేరడం జరిగింది. చర్ల మండలకేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గోగీకర్ రామ్ లక్ష్మణ్ బిఎస్పి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముందుగా పార్టీ మండల అధ్యక్షులు బహుజన్ సమాజ్ పార్టీ కండువా కప్పి రామ్ లక్ష్మణ్ ని సాధరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం రక్షింపబడితేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ప్రజలకు రక్షణ ఉంటుందని అన్నారు. బిఎస్పి పార్టీ మాత్రమే భారత రాజ్యాంగ రక్షణకు నిజాయితీగా కృషి చేస్తుందని తెలిపారు. బిఎస్పి అధికారంలోకి రావడం ద్వారానే అణిచివేయబడిన అణగారిన జాతుల ప్రజల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గోగీకర్ రామ్ లక్ష్మణ్ బహుజన సమాజ్ పార్టీలోకి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన చేరిక బహుజన ఉద్యమ బలోపేతానికి ఉపయోగపడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఆదిపత్య అగ్ర వర్ణ రాజకీయ కుట్రల నుండి బహుజన జాతులను బయటపడేయాలని అన్నా రు. ఎవరు ఎంతో వారికి అంత వాటా అనే నినాదంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని, బిఎస్పి పార్టీ ని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు. బహుజన సమాజ్ పార్టీ నాయ కత్వంపై నమ్మకంతో పార్టీలో చేరిన రామ్ లక్ష్మణ్ కి ఆయన కుటుంబానికి పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సామల ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్, మండల కార్యదర్శి కొండా కౌశిక్, మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్, ఉప్పరిగుడెం సెక్టార్ కార్య దర్శి మూడెం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి




**ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి:** చదువుకునేపిల్లలు ఉండాల్సింది పని కాదని బడిలో అని ఇల్లందు మండల న్యాయ అధికార సంస్థ చైర్మన్, ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కోర్టు ఆవరణలో ప్రపంచ బాల కార్మిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా జడ్జి మాట్లాడుతూ న్యాయ సదస్సుల ద్వారా గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి మన వంతు కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రులకు వారి ఆర్థిక పరిస్థితి స్తోమత లేనందున పిల్లలను కూడా పనులకు పంపిస్తున్నారని, చాలామంది పిల్లలు మన కళ్ళముందే పనిచేస్తున్న చూసి చూడనట్టు ఉండడం కూడా మన తప్పు అని, మనకు కూడా బాధ్యత ఉండాలన్నారు. బాల కార్మికులను అని తెలిసి పనిలో పెట్టుకున్నట్లు మా దృష్టికి వస్తే యజమాని పై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామనమన్నారు. సమాజంలో ఉంటున్నందున మనం కూడా మన వంతు బాధ్యతగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కాల్ చేసే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా న్యాయ చైతన్య సదస్సు ఆధ్వర్యంలో త్వరలోనే గ్రామస్థాయి, ఇల్లందు పట్టణస్థాయిలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి సదస్సులను ఏర్పాటు చేస్తామని, ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే శిక్షార్హులవుతారని స్పష్టం చేశారు. ఈనెల 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ కు కక్షిదారులు హాజరై రాజీ పడదగిన కేసులు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియే షన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, సీని యర్ న్యాయవాది పిరమిడ్ వెంకటేశ్వర్లు, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు పంపిణీ



**టేకులపల్లి,జూన్12,ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల పున ప్రారంభంలో భాగంగా భద్రాది కొత్తగూడెం జిల్లా,టేకులపల్లి మండలం, జిహెచ్ఎస్ టేకులపల్లి లో ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దుస్తుల పంపిణీ, పాఠ్యపుస్తకాల పంపిణీ నిర్వహించారు.ఎంపీపీ ఎస్ వాగోడుతండా ఉపాధ్యాయులు బానోత్ లక్ష్మ వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందారు.అందరికీ ఆదర్శంగా ఉండాలని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమంలో హెచ్ఎం మెరుగు శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సహకారంతో హ్యాండ్ పంప్ ఫిట్టింగ్




**టేకులపల్లి, జూన్ 12, ప్రజాజ్యోతి**:టేకులపల్లి మండలం,చింతోని చెల్క గ్రామ పంచాయితీ నందు గల వజ్జోనిగూడెం హ్యాబిటేషన్ లోని గుత్తి కోయ గ్రామం 'సర్వన్ బోడు' లో జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు, జిల్లా పంచాయతి అధికారి ఆధ్వర్యంలో మండల అధికారుల పర్యవేక్షణ లో బోర్ వేయించి హ్యాండ్ పంప్ ఫిట్టింగ్ చేయించారు.గుత్తి కోయల గ్రామం వారు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారి కలను సాకారంచేసి వారి దాహార్తిని తీర్చినటువంటి జిల్లా కలెక్టర్ కి ,జిల్లా పంచాయతి అధికారి కి సర్వన్ బోడు గ్రామ ప్రజల తరపున ధన్యవాదములు తెలియజేశారు.

## గ్రామపంచాయతిలో పడకేసిన పారిశుద్ధ్య పనులు



**టేకులపల్లి,జూన్12, ప్రజాజ్యోతి:** మండలంలోని దాసు తండ పంచాయితీలలో ప్రత్యేక అధికారుల పాలనలో మండలంలో పలు గ్రామాలలో పారిశుద్ధ్య పనులు పడకేశాయి. గురువారం టేకులపల్లి మండలం దాస్ తండా గ్రామంలో చాలా రోజులుగా సైడ్ డ్రైనేజీలో పెరుకుపోయిన చెత్తతో మురికి నీరు ఇండల్లోకి చేరిన సంఘటన చోటు చేసుకుంది. వర్షాకాలం ప్రారంభం అయి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే సమయంలో ఇలా గ్రామాలలో పారిశుధ్యపనులు పడకేయటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీల నుండి పొంగిపొర్లుతున్న మురికి నీరు పట్టించుకోని స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు శుభ్రం చేపియ్యాలి అని వారి కోరారు.

## కోయగూడెం ఓసి ఉద్యోగులకు క్విజ్ పోటీలు నిర్వహణ




**టేకులపల్లి, జూన్ 12,ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసి లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5న పురస్కరించుకొని ఎన్విరాన్మెంట్ వీక్ లో భాగంగా గురువారం ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" అనే అంశంపై కోయగూడెం ఓసి లో కార్మికులకు అవగాహన కార్యక్రమం అడిషనల్ మేనేజర్ (సేఫ్టీ ఆఫీసర్) యు.బ్రహ్మం నిర్వహించారు. అనంతరం ఉద్యోగులకు క్విజ్ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ క్విజ్ పోటీలో పాల్గొని గెలుపొందిన వారు ఈ.రవికుమార్, కే.నరసింహారావు, నాగ శేషు, ఆర్.అశోక్,సర్వర్, సత్యనారాయణ,సిరిమల్లె అశోక్ ,ఈ కార్యక్రమంలో ఈ.రవికుమార్, కే.నరసింహారావు, నాగ శేషు, ఆర్.అశోక్, సర్వర్, సత్య నారాయణ, సిరిమల్లె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపాడు లో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడి ఉద్యోగులు

**టేకులపల్లి,జూన్12,ప్రజాజ్యోతి:** బొమ్మనపల్లి సెక్టార్ లో రావులపాడు అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ కే. యశోదమ్మ ఆధ్వర్యంలో గురువారం అమ్మ మాట అంగనవాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నిండిన పిల్లలు,నాలుగు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్చుకుంటామని ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను గవర్నమెంట్ స్కూల్లో చేర్పిస్తామని తల్లులకు అవగాహన కల్పించారు.ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తామని నర్సరీ ఎల్కేజీ యూకేజీ వర్క్ బుక్స్ పిల్లలకు అందుబాటులో ఉన్నాయని ప్రతిరోజు వాళ్లకు టైంటేబుల్ ప్రకారం పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తామని తల్లులకు అవగాహన కల్పించారు. స్కూలు ఆవరణంలో న్యూట్రి గార్డెన్ పెంచాలని విత్తనాలు కూడా వేశారు.తల్లులకు వారి ఇండ్లలో కూడా కూరగాయలు ఆకుకూరలు మొక్కలు వేసుకోవాలని చెప్పడం జరిగినది కిషోర్ బాలికలకు పల్లి చిక్కి పంపిణీ చేయడం జరిగినది యుక్త వయసు ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండకముందే వివాహము చేసుకోకూడదని 18 సంవత్సరాలు నిండకముందే వివాహం చేసుకున్న ఎడల ఎన్నో అనర్థాలు జరుగుతాయని చెప్పారు. కనుక ప్రతి ఆడపిల్లలు చదువుకొని వారి కాళ్ళ మీద వాళ్లు నిలబడిన తర్వాత వివాహం చేసుకోవాలని వారు వివరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారు సెక్టార్ సూపర్వైజర్ కే. యశోదమ్మ ,అంగన్వాడీ టీచర్స్ జి.చంద్రకళ, ఏ.సంధ్యారాణి,తల్లులు , యుక్తా వయసు బాలికలు,మదర్స్ కమిటీ వాళ్లు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు స్కూల్ దోపిడీని అరికట్టాలి : నోముల భానుచందర్



**టేకులపల్లి,జూన్12,ప్రజాజ్యోతి :** ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలని ప్రగతిశీల యువజన సంఘం ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.2025 విద్యా సంస్థల ప్రారంభం అయిన సందర్భంగా ప్రైవేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు స్తున్నారు,డ్రస్సు,బుక్స్,నోట్ బుక్స్,బెల్టు,టై,ఇంకా అనేక పేరులలో విద్యార్థుల తల్లిదండ్రులను ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం,విద్యా శాఖ అధికారులు ప్రైవేటు స్కూల్ ను తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా నడిపిస్తున్న స్కూల్ పరిమిషన్ రద్దు చేయాలని డిమాండ్ వారు చేశారు. ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ హెచ్చరించారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

- ర్యాలీ నిర్వహించిన అంగన్వాడీ ఉద్యోగులు



**చర్ల, జూన్12, ప్రజాజ్యోతి:** చర్ల ప్రాజెక్టు తేగడ సెక్టార్ రైస్ పేట 1 అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అలాగే సుబ్బంపేట సెక్టార్ సాలబజార్, రేగుంట అంగన్వాడి కేంద్రాలలో 14–18 సం ల కిశోర బాలికల రక్తహీనత నివారణకు ఇందిరమ్మ అమృతం పేరున పల్లిపట్టి, మిల్లెట్ పట్టి రోజుకు ఒకటి చొప్పున 15 రోజులకు కిశోర బాలికలకు అందించారు. కిశోర బాలికల రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన ఆహారము, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి సిడిపిఓ చైతన్య బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు స్వరూప రాణి, ఆదిలక్ష్మి, ఏఎన్ఎం లలిత, లక్ష్మి అంగన్వాడీ టీచర్లు సత్యవతి, వెంకటరమణ, శమంతకమణి, కిషోర బాలికలు, గర్భిణీలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## సారపాకలో ఘోర రోడ్డు ప్రమాదం

- స్కూటీనీ ఢీకొన్న లారీ... వృద్ధుడు దుర్మరణం



**బూర్గంపహాడ్, జూన్ 12 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని పారిశ్రామిక వాడ సారపాకలో గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకోగా ఓ వృద్ధుడు (ఐటీసీ విశ్రాంత ఉద్యోగి) దుర్మరణం పాలైన సంఘ టన చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సారపాక మసీద్ రోడ్లో నివాసముంటున్న గంగుల రాజేశ్వరరావు(65) ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారంలో రా మెటీరియల్ విభాగంలో గతంలో మేనేజర్ గా పనిచేసి పదవీవిరమణ చేశాక సారపాక మసీద్ రోడ్లో ఇల్లు కొనుక్కుని 20 ఏళ్లుగా జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో సాయం త్రం స్కూటీపై సారపాక సెంటర్ నుంచి ఇంటికి వెళుతున్న క్రమంలో భద్రా చలం వైపు నుంచి వస్తున్న లారీ ఆర్చ్ వద్ద ఢీకొట్టి 20 మీటర్ల మేర వేగంతో ఈడ్చుకెళ్లింది. ఈ సంఘటనలో రాజేశ్వరరావు శరీర భాగాలు చిద్రమై చెల్లాచెదురుగా పడటంతో పాటు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఆయన స్కూటీ సైతం సుజ్జయింది. దీంతో లారీడ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. ఈ ప్రమాద సమాచారం అందుకున్న ఎస్సై రాజేష్ హుటాహుటీన అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఆసుపత్రికి తరలించి ట్రాఫిక్కుక్లియర్ చేశారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం





**ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం మండలంలోని సుభాష్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు దుస్తులను కుట్టేందుకు మండల్ హబ్ సెంటర్, మాణిక్యారం, బొజ్జయిగూడెం, నారాయణపురం సెంటర్ నందు గ్రామ స్పోక్ సెంటర్స్ ఏర్పాటు చేస్తూ 6 గురు మాస్టర్ టైలర్స్, 41 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు జిల్లాస్థాయిలో శిక్షణ ఇచ్చి ఈ విద్యా సంవత్సరం మండలంలో 84 పాఠ శాల విద్యార్థుల కొలతలు తీసుకొని 1341 బాలురు, 1297 బాలికలకు తగిన రీతిలో యూనిఫామ్ పూర్తి చేయ డం జరిగిందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం, ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ఉపయోగించు కొని ఉన్నత విద్య అభ్యసించాలని సూచించారు. అదేవిధంగా అమ్మ ఆద ర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠ శాలలో మౌలిక సదుపాయాలు, కరెం టు పనులు, టాయిలెట్స్, నిర్మాణ ప్రభు త్వం మంజూరు చేసిన నిధులతో పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం వయోజనులకు విద్యను అందిం చేందుకు సర్వే చేస్తున్నట్లు, వారి సమాచారాన్ని వెబ్ సైట్ లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహాలక్ష్మి పథకం బస్సును ప్రభుత్వం మంజూరు చేసి సౌకర్యం కల్పిస్తూ బ్యాంకు లింకేజీ రుణాలకు వడ్డీ లేని రుణాలు, సంఘ సభ్యులకు ప్రమాద బీమా యాక్సిడెం ట్లు ఇన్సూరెన్స్ పాలసీలు, లోను బీమా రూ. 2 లక్షలు, ప్రమాదమైతే రూ. 10 లక్షలు ప్రతి సభ్యురాలికి ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాలకు వ్యక్తిగత వ్యాపారాలు సోలార్ ప్లాంట్, పెట్రోల్ బంకులు, క్యాంటీన్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రభుత్వం ద్వా రా బ్యాంక్, శ్రీనిధి రుణాలు అందించి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మా ర్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఎంపీఓ చిరంజీవి, ఎంఈఓ ఉమా శంకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, ఎంఎస్ అధ్యక్ష కార్యద ర్శులు, శారద, సురేఖ, రామ్ మహేష్, సీసీ సంపత్, ధనుంజయ్, రాము, వివోఏ నాగమణి, మాస్టర్ టైలర్ లక్ష్మి, స్టిచ్చింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, దుస్తుల పంపిణి




**ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి:** పట్టణంలోని జెబిఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. లలిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడు తూ పాఠశాలలు ప్రారంభం అయినందున విద్యార్థులకు అవసరమయ్యే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి ఒక్కరూ వారి పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత గల ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టెన్త్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు



**భద్రాచలం టౌన్,జూన్ 12(ప్రజాజ్యోతి)** భద్రాచలం నన్నపనేని పాఠశాలలో పదవతరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రముఖ వ్యాపారవేత్త ఆచంటి సీతారాములు రూ.5వేల చొప్పున ఇద్దరికి రూ.10వేలు నగదు బహుమతిని గురువారం అందజేశారు. నన్నపనేని పాఠశాలలో చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించిన ఆచంటి సీతారాములు ప్రతి ఏడాది పాఠశాలలో చదివి ఉత్తమ మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలిచిన వారికి నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసరాజు, దాట్ల శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## జలగం వెంగళరావు వర్ధంతి వేడుకలు

**ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి:** మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 26వ వర్ధంతి వేడుకలను గురువారం జలగం యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జలగం యువసేన నియోజకవర్గ కన్వీనర్ దాసరి శంకర్ ఆధ్వర్యంలో జలగం వెంగళరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాను పారిశ్రామిక, వ్యవసాయ పరంగా ఎంతో అభివృద్ధి చేసిన ఘనత జలగం వెంగళరావుకే దక్కుతుందన్నారు. విద్య, వైద్యం, బిపిఎల్ అశ్వాపురం, హెవీ వాటర్ ప్లాంట్, నవభారత్, స్పాంజ్ ఐరన్, నాగార్జున ఏడుమ కాలువల ద్వారా ఉపాధి, వ్యవసాయానికి సాగునీరు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలగం యువసేన నాయకులు వేమూరి విక్టోరియా, ఆగమ్మ, నవీన్, వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, కె. శ్రీనివాస్, కోటేష్, ఊకె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

- భద్రాచలం ఎంపీడీవో నారాయణరావు



**భద్రాచలం టౌన్ జూన్ 12(ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని భద్రాచలం ఎంపీడీవో నారాయణరావు అన్నారు. భద్రాచలంలోని జగదీష్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాటలో భాగంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. హెచ్ఎం రాజా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని అభివృద్ధిలోకి వస్తే ఉన్నతంగా ఎదగవచ్చన్నారు. ఎంఈవో తోటమళ్ల రమ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషితో విద్యార్థులను క్రమశిక్షణ కలిగిన ఉత్తమ పౌరులుగా సమాజానికి అందించాలని కోరారు. తల్లిదండ్రులు ప్రతినెలా సమావేశాలకు హాజరై విద్యార్థుల ప్రగతిపై దృష్టి సారించాలన్నారు. అనంతరం ఎంపీడీవో, ఎంఈవో చేతులమీదుగా విద్యార్థులకు నోటుపుస్తకాలు, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాష్ ఐటీసీ కో ఆర్డినేటర్ రాజ్కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పరిహారం కోసం ఓ దళిత మహిళ ప్రయత్నం

- స్థలం లో ట్యాంక్ నిర్మాణం.
- పరిహారం ఇస్తామని మొఖం
- చాటేసిన వైనం
- న్యాయం కోసం బాధిత మహిళ ఎదురు చూపు.



**ఆళ్ళపల్లి.జూన్12. ప్రజాజ్యోతి**ఆళ్ళపల్లి మండల పరిధిలోగల మర్కోడు పంచాయితీ లోని జిన్నెలగూడెం లోని ధలిత వర్గానికి చెందిన,ఆంబోజు తిరుపతమ్మ కు చెందిన సర్వే నెంబర్ 96/1ఈలో 14గుంటల పట్టా భూమి వుంది .ఆ భూమిలో మిషన్ భగీరధ ట్యాంకు నిర్మాణానికి అనువుగా వుందని అప్పటి అదికారులు సదరు మహిళ ను సంప్రదించి, మీ స్థలం లో ట్యాంక్ నిర్మిస్తాము, ఇందుకు మీ కుటుంబం లో ఒకరికి ఉద్యోగ భృతికల్పిస్తాము,లేక పోతే పరిహారం ఇస్తామని సదరు మహిళ ను ఒప్పించారు.పరిహారం వస్తుందని ఆశ పడి తిరుపమ్మ ట్యాంకు నిర్మాణానికి ఒప్పుకుంది.వెంటనే సదరు ఏఈ,కాంట్రాక్టులు చకచకా ట్యాంక్ నిర్మాణం చేసారు.కానీ తిరుపతమ్మ ఇచ్చిన వాగ్దానం మరిచారు.కొంత కాలం ఎదురు చూసిన తిరుపతమ్మ సదరు మిషన్ భగీరధ సంభందిత అదికారులను సంప్రదించే సమయానికే అప్పటి ఏఈ బదిలీ అయ్యారు,తన గోడును స్తానిక నాయకులు ద్వారా అధికారులకు తెలిపే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది, గత నాలుగేళ్ళుగా ఎదురు చూస్తూనే వుంది.ఇప్పటివరకు సంభందిత మిషన్ భగీరధ అధికారులు పట్టించుకోలేదు. ఆమెకున్న ఆదారం 14 గుంటల భూమి మాత్రమే దానినైనా అమ్ముదామనుకుంటే టాంక్ నిర్మాణం రోడ్ కు దగ్గర గా నిర్మించారు వెనుకున్న భూమిని కొనడానికి ఎవరూ ముందుకు రావడం లేదు,తిరుపతమ్మ కు అనారోగ్య పరిస్థితి ఆమెకు నెల నెలా రెండు నుంచి మూడు వేలు మందులకే ఖర్చు ప్రతిరోజు కూలికి వెలితే తప్ప పూట గడవని పరిస్తితి,భర్త లేదు కూలి పని చేస్తూ ఇద్దరు పిల్లలను చదివిస్తుంది, కుటుంబ పోషణకు అప్పులు ఊబిలో కూరుకుంది. మా ఈ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని వేడుకుంది ఆసరా కల్పిస్తామని మాట ఇచ్చి మోసం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## నర్సరీల నిర్వహణపై దృష్టి సారించాలి

- జడ్పీ సీఈవో నాగలక్ష్మి



**బూర్గంపహాడ్, జూన్ 12(ప్రజా జ్యోతి ):**వర్షాకాలం ప్రారంభం కానుండటంతో మండలంలో నర్సరీల నిర్వహణపై అధికారులు దృష్టి సారించాలని జడ్పీ సీఈవో నాగలక్ష్మి అన్నారు. గురువారం మండలంలో పర్యటించిన ఆమె ఎంపీడీవో జమలారెడ్డితో కలిసి సారపాక, ముసలిమడుగు గ్రామాల్లో వన నర్సరీలను సందర్శించారు. పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు నర్సరీల నిర్వహణపై దృష్టి సారించాలని మొక్కల సంరక్షణపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ముసలిమడుగులో ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల మౌలిక సదుపాయాలు, ఏకరూప దుస్తులు, నోటుపుస్తకాలు అందాయా లేదో హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు, ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా హెచ్ఎం, ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల ఆవరణల్లో మొక్కలు నాటడంతో పాటు ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అక్కడే అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో బాలయ్య, కార్యదర్శి కంది మహేష్, పాఠశాల హెచ్ఎం, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో దోమల మందు పిచికారి



**అన్నపురెడ్డిపల్లి,జూన్ 12, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక పర్యవేక్షణలో జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి కుమారస్వామి ఆధ్వర్యంలో ఎర్రగుంట పి హెచ్ సి సిబ్బంది అన్నపురెడ్డిపల్లి పరిధిలో లో గల గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ, కస్తూరిబా పాఠశాల, ఎం జె పి డిగ్రీ కళాశాల, ఎస్టి హాస్టల్ ,బీసీ హాస్టల్ యందు ముందస్తు జాగ్రత్తలలో భాగంగా పిల్లలు దోమకాటు బారిన పడకుండ మలేరియా, డెంగీ, జ్వరాలు రాకుండా స్పెషల్ రౌండ్ 5% ఏ సీఎం దోమల మందు పిచికారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ కుమారస్వామి హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు, హెల్త్ అసిస్టెంట్ రామదాసు, కోటేశ్వరరావు, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గా మహమ్మద్ యూసుఫ్

**ములకలపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి:** సీపీఐ మండల కార్యదర్శిగా మహమ్మద్ యూసఫ్, సహాయ కార్యదర్శి గా నరాటి రమేష్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన సిపిఐ పార్టీ 17వ మహాసభలలో మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శి తోపాటు 63 మందిని కౌన్సిల్ సభ్యులుగా కార్యవర్గ సభ్యులుగా 29 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సహాయ కార్యదర్శిగా ఎన్నికైన మహమ్మద్ యూసుఫ్ నరాటి రమేష్‌లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా నాయకత్వం అప్పుజెప్పిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తూ మండలంలో పార్టీ అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. మండలంలోని ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. తమను ఎన్నిక చేసిన జిల్లా నాయకత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు





## అమ్మ మాట.. అంగన్వాడీ బాటపై ప్రత్యేక శ్రద్ధ

- జూన్ 17 వరకు ఇంటింటి ప్రచారం



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో గురువారం ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో అమ్మ మాట.. అంగన్వాడీ బాట పేరిట ఇంటింటా పర్యటించేందుకు అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మూడేళ్ల వయసుగల చిన్నారులను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల్లో ప్రవేశాలు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించారు. అదేవిధంగా ఐదేళ్ల వయసు పైబడిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. వీటితో పాటు ఈనెల 17వ తేదీ వరకు అంగన్వాడీ ప్రాంగణాల్లో కిచెన్ గార్డెన్లు అభివృద్ధి చేయాలని, కూరగాయల మొక్కలు పెంచాలి, హాట్కుక్ డ్ మీల్స్ దాని పోషకాహారం అందించాలని ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలియజేశారు. ఆటాపాటలు, బొమ్మల ద్వారా చదువు చెబుతున్నామని ప్రచారం చేస్తున్నారు. ఇంటింటా పర్యటించెందుకు అంగన్వాడి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మూడేళ్ల వయసు గల చిన్నారులను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల్లో ప్రవేశాలు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రభుత్వం ఈసారి అమ్మ మాట.. అంగన్వాడీ బాట పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించింది. ఈమేరకు ఈనెల 12 నుంచి 17వ తేదీ వరకు అంగన్వాడీ టీచర్లు వివిధ కార్యక్రమాలు చేపడతారు. బొమ్మలు, వస్తువులతో ఆటాపాటల ద్వారా చిన్నారులకు చదువు చెబుతారని ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్, ఆయలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం



**ములకలపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి:** బడిబాట కార్యక్రమంలో భాగంగాఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కొమ్ముగూడెం అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్నాధపురం సెక్టార్ సూపర్వైజ్ నాగమణి పాల్గొని గర్భిణులు, బాలింతలకు, కిశోర బాలికలకు అంగన్వాడిలో అందించే సేవలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం ప్రిస్కూల్ విద్యార్థుల చేత గ్రామంలో ర్యాలీ నిర్వహిం చారు. అంగన్వాడీ బాలలకు అక్షరాభ్యాసము అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. 14 నుంచి 18 సంవత్సరాల బాలలకు ప్రభుత్వం అందించిన మిల్లెట్ చిక్కీల ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సత్యవతి, రాజేశ్వరి, బాలామణి, వాణి, తిరుపతమ్మ పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తువుల పంపిణీ



**ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి:** పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ దుస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెండు సంవత్సరం ప్రభుత్వం ప్రతి సంవత్సరం మహిళా సంఘాల ద్వారా స్కూల్ విద్యార్థులకు దుస్తులను కుట్టించి అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో వారి పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి నాగమణి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్ బి ఐ మేనేజర్ రాజేంద్ర నాయక్



**ములకలపల్లి ,జూన్12, ప్రజా జ్యోతి:** కొత్తగూడెం కోర్టు ఆవరణంలో రేపు శనివారం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను బ్యాంకు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ బి ఐ పూసుగూడెం బ్రాంచ్ మేనేజర్ రాజేంద్ర నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. బ్యాంకులో మొండి బకాయిలు, ఉన్న వినియోగదారులు కొత్తగూడెం కోర్టు లో జరిగే జాతీయ అదాలత్ ద్వారా వన్ టైం సేటిల్మెంట్ చేసుకోని లబ్ది పొంద వచ్చు అని తెలిపారు. వివరాలకు స్థానిక బ్యాంకు సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.